
తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 195 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 20 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ కోసం సిట్

- ఔటర్‌రింగ్‌రోడ్డును ఆయాచితంగా,అప్పనంగా ఎవరికో అప్పగించారు.
- టోల్ కాంట్రాక్ట్ టెండర్లపై సిట్‌తో దర్యాప్తు జరిపిస్తామని ప్రకటన

**శాసనసభ / హైదరాబాద్ :** ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై సిట్‌ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఔటర్‌రింగ్ రోడ్డును ఆయాచితంగా,అప్పనంగా ఎవరికో అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్ రావు కోరటం అభినందనీయ మన్నారు. టెండర్లపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు.

మిగతా »»4లో

## గురుకుల పాఠశాలలో

## 33 మంది బాలికలకు అస్వస్థత

- మైసూర్ బొండాలు తిని వాంతులు, కడుపు నొప్పి
- బాలికలను ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు


4వ పేజీలో

## కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

**ఢిల్లీ /శాసనసభ :** కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు.రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.అంబేడ్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి,బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు.అదానీ వ్యవహారం లో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు.



టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

## రాష్ట్ర అప్పు రూ.6.71 లక్షల కోట్లు

**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్రానికి రూ.6.71 లక్షల కోట్ల అప్పు ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో వెల్లడించారు. 'మేం ఏడాదిలోనే రూ.లక్ష కోట్లు అప్పు చేశామని హరీశ్ రావు ఆరోపించారు.కానీ మేం తెచ్చింది రూ.52,118 కోట్లు. బీఆర్ఎస్ రూ.40,500 కోట్ల బిల్లులను పెండింగ్లో పెట్టింది. మేము రూ.12వేల కోట్లు క్లియర్ చేశాం. ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నాం. రైతుల ఖాతాల్లో రూ.20,617 కోట్లు జమ చేశాం' అని తెలిపారు.



### అసెంబ్లీలో చర్చించే ధైర్యం లేక..

### కేటీఆర్‌పై రేవంత్ సర్కార్

## అక్రమ కేసు



**శాసనసభ / హైదరాబాద్ :** రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం



**కాళేశ్వరంపై విచారణ..**
**తెలియదు, గుర్తు లేదన్న సోమేశ్ కుమార్, స్మితా సబర్వాల్..!**

4

## స్ఫూర్తి

### ఆదర్శం

అలసి అలసి సోలసినప్పుడు చల్లని
సాన్నం చేయించే స్నేహ హస్తాలు బకెట్ జగ్గులు
నిండైన మనసుతో సమభావంతో
మనుష్యులు మలిన దేహాలను శుభ్రం చేయు
మనిషీ మనిషీ కీ మధ్య జీవన పోరాటలున్న
ఈ లోకంలో గతులు చెడినా
విడిపోనీ నిస్వార్థ గంధాలు
సంప్రదాయ ప్రతిబింబాలు

ఏ బ్రహ్మ ముహూర్తమున ఒక్కటైనవో
ఏళ్లు గడుస్తున్న ఏనాటికైనా విడిపోవు
నడుము విరిగినా పళ్లు ఊడినా జగ్గు
తాళి కట్టించుకున్న మగువ వోలె
బకెట్ ను చివరి వరకు విడిపోదు

సగం జీవితం దర్జాగా స్నానపు గదులలో గడిపినా
కేశాలు రాలినట్టు వసంతం కూలినట్లు
చెట్టు మోడు బారినట్లు
అందం చెక్కు చెదరినా
బకెట్ జగ్గులు స్థితి గతులు తప్పును

అడుగడుగున గాయాలవుతున్నా
శీతలత్వాన్ని తనలో నింపుకొని
పరిమళాలను తనువు కు వంచు జగ్గు
అదుపు తప్పి పొంగిన నీళ్లను
సమతుల్యం చేస్తూ కట్టడి చేయు బకెట్
తొణకని నిండుకుండ కు ప్రతిబింబం

బకెట్ కు లేదు వర్ణ బేధం
రకరకాల రంగుల జగ్గులతో స్నేహం చేయు
హృదయం ధృఢం గా వున్నంత వరకే
ఎవరి అస్థిత్వమైనా నిలిచేది
జగ్గు బకెట్ ల్లా కలిసివుండే బంధం
మానవాళి కీ నిత్య ఆదర్శం

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

## ఏ హోదాతో హరీశ్ రావు మాట్లాడుతున్నారు?

- వాడీవేడిగా కొనసాగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- హరీశ్ రావు డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా? అని ప్రశ్నించిన కోమటిరెడ్డి
- కేసీఆర్ ఎక్కడున్నారని కోమటిరెడ్డి ప్రశ్న

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.హరీశ్‌రావు ఏ హోదాతో ప్రశ్నలు అడుగుతున్నారని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

మిగతా »»4లో



## ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారు

- 76 లక్షల సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామన్న చంద్రబాబు
- డిసెంబరు 30 నాటికి సభ్యత్వాల నమోదు పూర్తి చేయాలని దిశానిర్దేశం
- రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల బీమా ఇచ్చే ఏకైక పార్టీ టీడీపీ అని వెల్లడి


4లో

# కేటీఆర్ పై ఏసీబీ కేసు...

## ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్

- అనుమతులు లేకుండా రూ.55 కోట్లు చెల్లించినట్టు ఆరోపణ
- కేసులో ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్
- కేటీఆర్ కు నోటీసులు ఇచ్చి,విచారణకు పిలిచే అవకాశం

**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ లో కేటీఆర్ పై కేసు నమోదయింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని చేర్చారు. విదేశీ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండానే రూ. 55కోట్లు చెల్లించారనే ఆరోపణలతో కేసు నమోదయింది.కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి అనుమతించాలని గత నెల గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో, కేటీఆర్ పై కేసు నమోదు చేయడానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నాలుగు రోజుల క్రితం అనుమతిని ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేసు నమోదు చేయాలంటూ మూడు రోజుల క్రితం ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లేఖ రాశారు.


4లో

# ఇబ్రహీంపట్నం డిపోను తనిఖీ చేసిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** ఇబ్రహీంపట్నం డిపోను గురువారం నాడు తనిఖీ చేసిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ (హయత్ నగర్ డివిజన్ )సుచరిత. తనిఖీలో భాగంగా గేట్ మీటింగ్ నిర్వహించి సిబ్బందిని ఉద్దేశించి ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, చలికాలం వేకువవజమున మంకు ఉంటుంది కాబట్టి చాలా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని, అన్ని స్టేజిలలో బస్సును ఆపి ప్రయాణికులను ఎక్కించుకుని డిపో ఆదాయాన్ని పెంచాలని తెలిపారు.తదుపరి బస్ స్టేషన్ కూడా తనిఖీ చేసి ప్రయాణికుల సదుపాయాలను, మరుగుదొడ్ల పరిశుభ్రతను , పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట్ నర్సప్ప, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ఛేంజ్ మేకర్స్ అవార్డు




**తుర్కయంజాల్,డిసెంబర్ 19(శాసన సభ ) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2021 నుంచి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన మున్సిపాలిటీలకు అవార్డులను ప్రకటించింది. అందులో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ఛేంజ్ మేకర్స్ అవార్డు దక్కిందని కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీఎస్ఈ), ఎంఓహెచ్ యూఏ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హూక్ హాల్ లో చేంజ్ మేకర్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా. సునీత నరైన్ (సిఎస్ఈ డైరెక్టర్) చేతుల మీదుగా ఛేంజ్ మేకర్ అవార్డు ను కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి,పర్యావరణ ఇంజనీర్ హరీష్ లు అందుకున్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీకి ఛేంజ్ మేకర్స్ అవార్డు పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు.

# టీవీ ప్రొడ్యూసర్ చిట్టి బాబుపై ఆదిభట్ల పిఎస్ లో ఫిర్యాదు



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** టీవీ. ప్రొడ్యూసర్ చిట్టిబాబు గురువారం నాడు తన యూట్యూబ్ ఛానల్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై, తెలుగు తల్లి విగ్రహంపై, జాతీయ గీతం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రొడ్యూసర్ చిట్టిబాబు. గురువారం రాత్రి 10 గంటలకు కొత్త కుర్మ శివకుమార్ , ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డికి ముఖ్యమంత్రిపై చిట్టిబాబు చేసిన వ్యాఖ్యలకు ఆగ్రహించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు రాసి ఇవ్వడం జరిగింది.తెలంగాణ ప్రజల చేత ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మనోభావాలను దెబ్బ తీసే విధంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కాళ్ళ వద్ద పడి ఉండే వ్యక్తి అని దూషిస్తూ ముఖ్యమంత్రి హూదాకి భంగం కలిగే విధంగా మాట్లాడిన సినీ నిర్మాత చిట్టి బాబుపై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## దేశ రాజధానిలో ఏడాది పాటు బాణాసంచా కాల్చడం నిషేధం

**శాసనసభ డెస్క్ / డిసెంబర్ 19 :** దేశ రాజధాని ఢిల్లీలో ఆప్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఏడాది పాటు బాణాసంచా కాల్చడం నిషేధించింది. ఢిల్లీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏకే సింగ్ పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం బాణసంచాపై "శాశ్వత నిషేధం" విధించారు.హస్తిన వాసులు తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధానిలో బాణసంచాపై శాశ్వత నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఏడాది పొడవునా అన్ని రకాల బాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలు, ఆన్‌లైన్‌లో డెలివరీలతోపాటు వాటి వినియోగంపై నిషేధం విధిస్తూ ఢిల్లీ పర్యావరణ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది.చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ వరకు బాణసంచాపై నిషేధం విధిస్తున్నట్లు ఈ ఏడాది సెప్టెంబరులో ఆప్ సర్కారు ప్రకటించింది. అయినా కూడా దీపావళి తర్వాత స్థానికంగా కాలుష్యం పెరగడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. బాణసంచా నిషేధం అమలుకాకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది.

# భూ భారతి తోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**ధరణిని బంగాళాఖాతంలో తొక్కేశాం**
**గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**
**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్**



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 19):.** 2024 శాసనసభ ఎన్నికల్లో ధరణిని బంగాళాఖాతంలో తొక్కేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జి హరికిషన్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతుల భూములను భూ కబ్జాలు , ఐఏఎస్ అధికారులతో కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని ప్రక్షాళన చేసి , అసెంబ్లీ శాసనసభ సమావేశంలో రైతుల కోసం భూభారతి అని పేరుతో రైతుల భూ సమస్యలను పరిష్కారం కృషి చేయడానికి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆమోదం పొందడం రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అసైన్మెంట్ భూములు, ఇనాం భూములు, సీలింగ్ భూములు, సాదా బైనామ కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఆర్డిఓకు, మండల పరిధిలో తాసిల్దార్ కు అధికారాలు ఇవ్వడం రైతుల భూములు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. రైతులందరూ సద్వినిగం చేసుకోవాలని ఆయన కోరారు. డబుల్ రిజిస్ట్రేషన్ చెక్కు పెట్టడానికి భూ అక్రమ దారులకు గుండెలలో పరుగెడుతుందన్నారు. ఇప్పటికైనా పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషాపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**అంబేద్కర్ పై చేసిన వాక్యాలను వెంటనే విరమించుకోవాలి**
**జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మరాఠి వివేక్**



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 19):** పార్లమెంటు సమావేశం సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని జై భీమ్ ఎడ్యుకేటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరాటి వివేక్ ఖండించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశంలోని కోట్లాదిమందికి బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవమని అన్నారు. రాముడు, దేవుళ్ళ పేరుతో మతాల మధ్యన చిచ్చుపెట్టే బిజెపి కేంద్ర మంత్రి అమీషాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ లేకపోతే రాజ్యాంగమే లేదు. రాజ్యాంగమే లేకపోతే దేశ పరిపాలనే లేదు. భారతదేశం ఒక సుస్థిర పరిపాలన చేసుకోవడం , రాజ్యాంగానికి లోబడి పరిపాలన చేయడం కేంద్ర మంత్రులకు గుర్తుకు రాదా అని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల దేశంలో దళితులు, గిరిజనులు బడుగు బలైన వర్గాలు చైతన్యమై పార్లమెంట్ ముందు ఆందోళన చేయడానికి వెనకాడబోమని ఆయన సవాలు విసిరారు. ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ భావాలని వీడి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించాలని కేంద్రమంత్రి అమీషాకు సలహా ఇచ్చారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి చేస్తుందని, దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని మన పిలుపునిచ్చారు.

# వ్యవసాయం ఒక వృత్తి కాదు... అది ఒక పవిత్ర జీవన విధానం...

**రైతులు సంతోషంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది**
**ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**
**వ్యవసాయ క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయి**



**చండూర్ డిసెంబర్ 19 (శాసనసభ న్యూస్) :** స్థానిక చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం పై అవగాహన కల్పించడం కోసం గుర్రంపోడులోని చందా గోవింద్ రెడ్డి, ధనమ్మ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వరి, మినుములు,ఎర్ర పప్పు,ఉల్లి,ఉలవలు, బత్తాయి, పత్తి పంటలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యయసాయం గురించి, అందులో లాభ నష్టాల గురించి, ప్రభుత్వ సాయం గురించి, రైతు కుటుంబాన్ని అడిగారు. విద్యార్థుల ప్రశ్నలకు రైతు కుటుంబం ఓపికతో సమాధానమిచ్చారు. వ్యవస్థాయం ఒక వృత్తి కాదు, అది ఒక పవిత్ర జీవన విధానం అని శ్రీమతి ధనమ్మ తెలిపారు. రైతులు పంటలను తమ సొంత పిల్లలలాగా చూసుకుంటారని, కష్టనష్టాలు వచ్చినా తాము వ్యవసాయం మాత్రము వదలబోమని ఆమె స్పష్టం చేసారు. ఆహార పంటలు, వాణిజ్య పంటలు మాకు రెండు కళ్లు అని, పరిస్థితులని బట్టి సాగు చేస్తానని ఆమె చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు గోవింద్ రెడ్డి ధనమ్మ సమాధానాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు జి.యెడవెల్లి గ్రామం లోని రైతు కట్ట సైదులుకు చెందిన చెరకు పంటను సందర్శించి అనేక సందేహాలను నివృత్తి చేసుకున్నరు. గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామా లు దేశానికి పట్టుకొమ్మలని, రైతే రాజు ..రైతు లేనిదే మనకు ఆహారం లేదని,రైతులు సంతోషం గా ఉంటే దేశం మొత్తం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతో లాభదాయకంగా ఉందని, తమ విద్యార్థులకు వ్యవసాయం పట్ల పూర్తి అవగాహన కలిగిందని రైతులకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పాలకూరి కిరణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాలలకు భయపడి ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చలో అసెంబ్లీ ముట్టడి

**నల్గొండ జిల్లా చండూరు మండలం మాలల నాయకులు**



**చండూర్ డిసెంబర్ 19 (శాసనసభ న్యూస్) :** మాలలు నిర్వహించ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుంటుంది అడ్డుకుంటుందంటే ప్రభుత్వం పైన మన మాలలం గెలిచినట్టే మన వైపు నిజం ఉన్నది కాబట్టే మాలలని అరెస్టు చేస్తున్నారు ఏ ఒక్క మాల కార్యకర్త కూడా భయపడొద్దు. అరెస్టు లో భాగంగా కాన్స్టెన్సీ నాయకులు కాశమల్ల అనిల్ కుమార్ , మండల అధ్యక్షులు మేడిపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మేడిపల్లి నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు మేడిపల్లి రాము మండల కార్యవర్గ సభ్యులు శ్రవణ్ ఉన్నారు.

# తులేకలాన్ గ్రామంలో వానరాల స్వైర విహారం

- గుంపులు గుంపులుగా సంచారం.
- పంటలను నాశనం చేస్తున్నాయని రైతుల ఆవేదన.
- ప్రజలను వెంబడించి కరుస్తున్న కోతులు
- అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణ.
- తులేకలాన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల వెంకటేష్.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ (పెత్తుళ్ల) గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల వెంకటేష్ ఆరోపిస్తున్నారు. సుమారు పదేళ్ల క్రితం గ్రామాల్లో ఒకటీ లేదా రెండు కోతులు కనిపించగా, ఇప్పుడు అవి పదులు.. వందల సంఖ్యకు చేరాయి. పంట పొలాలు, ఖాళీ స్థలాల్లో చెట్లను ఆవాసాలుగా చేసుకుంటున్నాయి. గుంపులుగా బయలుదేరి సమీపంలోని పొలాల్లో పంటలపై దాడి చేసి నష్టపరుస్తున్నాయి. ఇళ్లల్లో చొరబడి ఆహార పదార్థాలను, వస్తువులను ఎత్తుకెళుతున్నాయి. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కోతుల బెడద తీవ్రంగా వున్న తులేకలాన్ గ్రామంలో పలువురు రైతులు వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు మానేస్తున్నారు.పొలాలపై గుంపులుగా దండెత్తి తిన్నంత వరకు తినేసి, మిగిలిన పంటను నాశనం చేస్తున్నాయి. అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దాడి చేసి గాయపరుస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గ్రామంలో సుమారు 100కు పైగా కోతులు వుంటాయని, వీటివల్ల చాలా నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. గ్రామంలో ఎర్నాయి కమలమ్మ అనే మహిళను వెంబడించి కరిచి తీవ్రంగా గాయపరిచాయన్నారు. అదేవిధంగా మహిళలను పిల్లల వెంటబడి కరుస్తున్నాయని గుంపులు గుంపులుగా ఇళ్లల్లోకి చొరబడి వస్తువులు, తినుబండారాలను ఎత్తుకెళుతున్నాయి. వారిద్దామంటే దాడి చేసి కరుస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వీధుల్లో కూడా సంచరిస్తుండడంతో మహిళలు, చిన్నపిల్లలు భయపడుతున్నారు. ఇప్పటికైనా పరిస్థితిని పరిశీలించి కోతులను పట్టించి దూర ప్రాంతాల్లో వదిలేయాలని జక్కుల వెంకటేష్ సంబంధిత అధికారులను కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 10,000/- ఇచ్చిన మాజీ ఎమ్.పి.పి. తోకల వెంకన్న**



**చండూర్ డిసెంబర్ 19 (శాసనసభ న్యూస్) :** గురువారం రోజు ఉదయం చండూర్ మండలం జోగిగూడెం కి చెందిన బేరే లింగయ్య ఆకస్మాత్ గా మరణించడం జరిగింది. పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 10,000/- రూపాయలు ఇచ్చిన చండూర్ మండల మాజీ ఎమ్.పి.పి. తోకల వెంకన్న.

శాసనసభ

శుక్రవారం 20 డిసెంబర్ - 2024

## మొబైల్ యాప్ సర్వే నిర్వహించాలి



**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు.ఈ నెలాఖరులోగా ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.అనంతరం పెంజర్ల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు వస్తున్నారు. గ్రామంలోని గర్భిణిలకు సరైన మందులు, పరీక్షలు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి పదిహేను మంది మహిళలో ఒకరికి అబార్షన్ అవుతున్నందున దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల అబార్షన్ జరిగిన మేఘన అనే మహిళతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అబార్షన్ లు జరగకుండా తగిన వైద్యం అందించాలని తెలిపారు. ప్రభుత్వఆసుపత్రులలో అధిక మొత్తంలో ప్రసవాల జరిగేలా చూడాలని డాక్టర్, సిబ్బందికిసూచించారు. వైద్య సిబ్బందితోపాటు పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది విధులకు సరైన సమయానికి హాజరు కావాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు.

## గూగుల్‌లో చెప్పేదే నిజం అనుకుంటారు.. పుస్తకాల్లో దొరికేదే నిజమైన సమాచారం



**శాసనసభ / హైదరాబాద్ :** ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు బుక్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన బుక్ స్టాల్స్‌ను సందర్శించారు. అనంతతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అశోక్ నగర్‌లో చిన్న స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ బుక్ ఫెయిర్.. ఈ రోజు ఈ స్థాయికి చేరినదుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు చేరువ కావాల్సిన పనిలో తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడ చాలా పుస్తకాలతో ఎంతో విజ్ఞానం ఉంది.. ఇప్పుడు ఉన్న జనరేషన్ కేవలం గూగుల్ పైనే ఆధారపడుతున్నారు.. గూగుల్‌లో చెప్పేదే నిజం అనుకుంటారు.. కానీ పుస్తకాల్లో దొరికేదే నిజమైన సమాచారం అని సీఎం తెలిపారు. వారిని వారు గొప్పగా చూపించుకోవడానికి చరిత్రను మార్చి పెట్టుకోవడం గత 10 సంవత్సరాలు చూశాం.. ఈ పుస్తక ప్రదర్శన కోసం అవసరమైన భవనం ఏర్పాటుకు తన సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## అంబేద్కర్ మాకు దేవుడు లెక్క.. అమిత్ షా క్షమాపణలు చెప్పాలి: పీసీసీ చీఫ్



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ధర్నా చేస్తోంది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నా చేస్తున్నారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.రాజ్యాంగ వ్యతిరేఖి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ%ొ% 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్ధరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత రిలీఫ్ కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు.

## 26 ఏళ్ల కలయిక...అవదుల్లేని ఆనందం

- అ "పూర్వ "మధురస్మృతి
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- చదువులమ్మ బడి - అమ్మ ఒడి

సమ్మేళనంలో పాల్గొన్న 1997-98 బ్యాచ్ విద్యార్థులు





**యాచారం శాసన సభ న్యూస్, (డిసెంబర్ 19 ):** ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని గున్గల్ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి 1997- 98 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 26 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 26 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సీఎచ్.రేణుక, పి.సుజాత, మంజుల, సుధ, అనురాధ, ఎల్లమ్మ, కృష్ణ, శ్రీనివాస్, ఎండీ తౌఫిక్, బత్కా జంగయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## తీదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందన పొదుపు వారోత్సవాలు





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** తెలంగాణ పునరుద్ధనియ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంధన పొదుపు వారోత్సవాలు తీదేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.చింతపల్లి మండలం, తీదేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంధన వనరులు అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మద్రు పాండురంగారావు గారి ఆధ్వర్యంలో తీదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన జిల్లా ఇంధన వనరుల అభివృద్ధి శాఖ మేనేజర్ మద్రు పాండురంగారావు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్, మాజీ సర్పంచ్ లుబీకాయితి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ యాదవ్, ఎస్ ఎం సి చైర్మన్ మొరుపోజు రాజేశ్వరి, కాయితి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పెంజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.








**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 19 :** గురువారం కొత్తూరు మండలంలోని పెంజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలను, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పదవ తరగతి సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహించరాదని, భయంతో పరీక్షలు రాయవద్దని, ఆత్మవిశ్వాసంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.కృషి, పట్టుదలతో పరీక్షలు రాసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. పాఠశాలకు గైర్హాజరు అవకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదని, అందుకే బాగా చదివి పదవ తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతంను సాధించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సరియైన ప్రణాళికతో సిద్ధం కావాలని అన్నారు. పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. పదవ తరగతిలో 10కి 10 గ్రేడ్ పాయింట్స్ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రములోని పిల్లలతో ముచ్చటించారు. పిల్లల పేర్లు, వారు వేసే డ్రాయింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు, గర్భిణిలకు అందిస్తున్నఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలో రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. చిన్న పిల్లలు,మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి వారికి సరైన ఆహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలలో ఉన్న బరువు, ఉండాల్సిన బరువు వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో అనిమియా రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఏపీ వైపు దూసుకొస్తున్న తీవ్ర అల్పపీడనం..

## ఈ జిల్లాల్లో భారీ వర్షాలు



**శాసనసభ / విశాఖపట్నం :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది బుధవారమే తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది.తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాక (ఐఎండీ) పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం చెబుతోంది. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.ఇక, రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు ఏరియల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాపై అల్పపీడన ప్రభావం పడింది. జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన జల్లులు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు పంపే పనిలో పడ్డారు. ధాన్యం తడవకుండా రైతులు పాట్లు పడుతున్నారు. వాతావరణ పరిస్థితుల మేరకు నవంబర్, డిసెంబర్‌లో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు తమిళనాడులో.. తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు ఏపీలో తీరం దాటుతున్నాయి. ంది.

## బీజేపీ ఎంపీలే మాపై కర్రలతో దాడి చేశారు..



**శాసనసభ / హైదరాబాద్ :** రాజ్యసభలో అమిత్ షా 'అంబేద్కర్' వ్యాఖ్యలు, ఈ రోజు పార్లమెంట్ వద్ద జరిగిన దాడికి సంబంధించిన ఘటనలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.హోం మంత్రి అందరి ముందే అంబేద్కర్‌ని అవమానించారు. మేము అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని రాహుల్ గాంధీ చెప్పారు. అదానీ వ్యవహారాన్ని పక్కన పెట్టాలనేదే బీజేపీ ఉద్దేశ్యమని రాహుల్ ఆరోపించారు.ఈ రోజు జరిగిన ఉద్రిక్త పరిస్థితుల గురించి రాహుల్ గాంధీ చెప్పారు. బీజేపీది అంబేద్కర్ వ్యతిరే విధానమని అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఎంపీలంతా శాంతిగా ర్యాలీ చేస్తున్నామని, అదే సమయంలో బీజేపీ ఎంపీలు కర్రలతో వచ్చారని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు మాపై కర్రలతో దాడి చేశారని అన్నారు. తమని పార్లమెంట్‌లోకి వెళ్లకుండా చేశారని ఆరోపించారు. అమిత్ షా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల ఆలోచన రాజ్యాంగ విరుద్ధమని, వారు మొదటి నుంచి అంబేద్కర్ వ్యతిరేకులని రాహుల్ గాంధీ చెప్పారు.అంబేద్కర్ జ్ఞాపకాలను చెరిపేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. అమెరికాలో నరేంద్రమోడీ స్నేహితుడు అదానీపై కేసు ఉందని, మోడీ భారత్‌ని అదానీకి అమ్మేస్తున్నారని, ఇది ప్రధాన అంశమని, ఈ వ్యక్తులు దీనిపై చర్చించడం లేదని అన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు అమెరికాలో అదానీ కేసు ప్రస్తావనకు వచ్చింది, దీనిపై చర్చను ఆపేందుకు బీజేపీ ప్రయత్నించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదే బీజేపీ ప్రాథమిక ఉద్దేశ్యమని చెప్పారు.

## మానవుడిలో తొలిసారిగా తీవ్రమైన బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్ గుర్తింపు..



**శాసనసభ / హైదరాబాద్ :** కోవిడ్-19 తర్వాత మరోసారి మహమ్మారి ప్రబలే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది బర్డ్ ఫ్లూ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వైరస్ మహమ్మారిగా మారేందుకు అనువుగా మార్పులు చేసుకునే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉంటే, అమెరికా లూసియానాలో ఒక రోగికి ఎవియన్ ఇన్‌ఫ్లుఎంజా(బర్డ్ ఫ్లూ) యొక్క తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌ని గుర్తించారు. ఇది అమెరికాలో గుర్తించబడిని తొలి తీవ్రమైన కేసు అని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జణజ%) బుధవారం ప్రకటించింది. ఈ కేసుతో 2024 నుంచి అమెరికాలో బర్డ్ ఫ్లూ సోకిన వారి సంఖ్య 61కి చేరింది. ప్రస్తుతం ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగి, చనిపోయిన పక్షులతో దగ్గరగా ఉన్నాడని తేలింది. ఈ కేసు గత శుక్రవారం నిర్ధారించబడింది. ఇది బర్డ్ ఫ్లూ వైరస్ %ఎ5చీ%1 వైరస్ %ణ%1.1 జన్యురూపానికి చెందినదని తేలింది.ఈ జన్యురూపం ఇటీవల అమెరికాలోని అడవి పక్షులు, ఫౌల్ట్రీలలో కనుగొనబడింది. వాషింగ్టన్ రాష్ట్రంతో పాటు కెనడాలోని బ్రిటీష్ కొలంబియా ప్రావిన్సులో మానవ కేసుల్లో ఈ జన్యురూపాన్ని గుర్తించారు. అయితే, బర్డ్ ఫ్లూ మానవుడి నుంచి మానవుడికి వ్యాపించడాన్ని సూచించే తగిన ఆధారాలు లేవని ఆరోగ్య అధికారులు తెలిపారు.

శాసనసభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం 20 డిసెంబర్ - 2024

# నేటి నుంచే హైదరాబాద్ బుక్ ఫెయిర్.. ఫుల్ డీటెయిల్స్ ఇవే!



**శాసనసభ / హైదరాబాద్ :** నేటి నుంచి హైదరాబాద్ బుక్ ఫెయిర్ (హెచ్‌బీఎఫ్) ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబర్ 19 నుంచి 29వ తేదీ వరకు హెచ్‌బీఎఫ్ కొనసాగనుంది.37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హెచ్‌బీఎఫ్ అధ్యక్షుడు డా.యాకూబ్ షేక్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సుమారు 350 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో దేశవ్యాప్తంగా ఉన్న 210 మందికి పైగా ప్రచురణకర్తలు, డిస్ట్రిబ్యూటర్ల పుస్తకాలను ప్రదర్శించనున్నామని చెప్పారు.బుధవారం ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో హెచ్‌బీఎఫ్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు డా.యాకూబ్ షేక్, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, కోశాధికారి పి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా మరియు సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. బుక్ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్ 11 రోజుల పాటు కొనసాగుతుంది. సందర్శకులు ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఫెయిర్‌ను చూడవచ్చు. ఈ ఏడాది తొలిసారిగా రెండు స్టేజీలను ఏర్పాటు చేయనున్నారు.బుక్ ఫెయిర్ ప్రాంగణానికి మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు, సభా కార్యక్రమాల వేదికకు రచయిత్రి మరియు ప్రసిద్ధ విమర్శకురాలు బోయి విజయ భారతి, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు తోపుడుబండి సాదిక్‌గా నామకరణం చేశారు. బుక్ ఫెయిర్ సందర్భంగా తెలంగాణ రుచులతో ఫుడ్ స్టాళ్లు ఉంటాయి. పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు సహా వైద్య శిబిరాలు కూడా ఉంటాయి. పుస్తకాలపై కనీసం పది శాతం తగ్గింపును అందిస్తున్నామని హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని ఆఫర్‌లు కూడా అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు.

# సచివాలయంలో బీర్ సీసాలు..ఎమ్మెల్యే ఏం చేశారంటే..!



**శాసనసభ / హైదరాబాద్ :** గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలను అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి.ప్రతి గ్రామంలో ఒక గ్రామ సచివాలయం ఉంటుంది. ప్రజలు తమ ఇంటి దగ్గర నుండే ప్రభుత్వ సేవలను పొందవచ్చు. సచివాలయ సేవలను పారదర్శకంగా అందించడం ద్వారా కరప్షన్ నియంత్రించబడింది. దీంతో పాటు ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సమయం వృథా చేయాల్సిన అవసరం లేకుండాపోయింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయాలపై వివక్ష చూపుతూ వస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. సచివాలయ వ్యవస్థను రెవెన్యూ వ్యవస్థలో విలీనం చేసే ప్రక్రియ జరుగుతుందని వైసీపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే వాలంటీర్లను తొలగించిన ప్రభుత్వం, సచివాలయ సిబ్బందితోనే పనులు చేయిస్తోంది. దీంతో సచివాలయాలకు రక్షణ కరువైంది. సచివాలయంలో తాగిన బీర్ సీసాలు ప్రత్యక్షం అయ్యాయి.కొందరు ఆకతాయిలు సచివాలయంలోనే మద్యం సేవించి అర్ధరాత్రుళ్లు నానా హంగామా సృష్టిస్తున్నారు. ఈ విషయం ఏకంగా ఎమ్మెల్యే విజిట్‌లోనే వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. అవనిగడ్డలో గ్రామ సచివాలయం-1 కార్యాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.అవనిగడ్డ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకస్మికంగా సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సమయంలో అవనిగడ్డలో గ్రామ సచివాలయం-1 కార్యాలయం గదుల్లోనే మద్యం సేవిస్తున్నారు. కార్యాలయం గదుల్లో, మెట్లపై ఎటు చూసినా తాగి పడేసిన మద్యం సీసాలు కనిపించాయి. దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ సచివాలయంలోనే మద్యం తాగుతుంటే ఏం చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఇతరులు లోపలికి రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి కదా అని ప్రశ్నించారు.గ్రామ సచివాలయ భవనం, గదులను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

# అసెంబ్లీలో చర్చించే ధైర్యం లేక.. కేటీఆర్‌పై రేవంత్ సర్కార్ అక్రమ కేసు

చేయడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు అని కవిత పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి దయచేసి తెలుసుకోండి.. మేము కేసీఆర్ సైనికులం. తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టింది. మీ చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టవు.. అవి మా సంకల్పానికి మరింత బలం చేకూరుస్తాయి. పోరాటం మాకు కొత్త కాదు%ౌ% అక్రమ కేసులతో మా గొంతులను నొక్కలేరు.. జై తెలంగాణ ! జై జై తెలంగాణ !! అని కవిత పేర్కొన్నారు.

# నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.”భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది” అని హరీశ్‌రావు వివరించారు.

# ‘బలగం’ మొగిలయ్య కన్నుమూత!

**శాసనసభ / హైదరాబాద్ :** బలగం మూవీ ఫేమ్, జానపద కళాకారుడు మొగిలయ్య (67) కన్నుమూశారు. వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు.బలగం సినిమాలో తన గాత్రంతో ప్రేక్షకులను కంటతడి పెట్టించిన మొగిలయ్య.. గత కొన్ని నెలలుగా కిడ్నీలు ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకర్గంలోని దుగ్గొండి. మొగిలయ్య మరణం పట్ల బలగం సినిమా డైరెక్టర్ వేణు యెల్దండి, నటీనటులు సంతాపం తెలిపారు.మొగిలయ్య వైద్య ఖర్చులు బలగం సినిమా డైరెక్టర్ వేణు యెల్దండి, చిత్ర యూనిట్‌తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది. మెగాస్టార్ చిరంజీవి కూడా ఆర్థికసాయం చేశారు. రెండు కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోవడంతో మొగిలయ్య అనారోగ్యానికి గురయ్యారు. వారానికి రెండు సార్లు డయాలసిస్ చేస్తున్న క్రమంలో ఆయనకు గుండె సంబంధిత సమస్యలు కూడా తలెత్తినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు అసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారు జామున మరణించారు.వరంగల్ జిల్లా



దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన మొగిలయ్య , కొమురమ్మ దంపతులు బుర్ర కథలు చెప్పుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తమ పూర్వీకుల నుంచి సంప్రదాయంగా వచ్చిన కళ బుర్రకథను చెప్పడమే వీళ్లకు జీవనాధారం. వరంగల్, మంచిర్యాల, గోధావరిఖని, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో బుర్రకథ చెబుతూ.. వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. కాగా ఈ దంపతులు బలగం సినిమాలో క్లైమాక్స్ లో పాడిన పాట మంచి హిట్ అయ్యింది. దీంతో మొగిలయ్యకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

# ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసిన 2024




**శాసనసభ / హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి ను 2024 సంవత్సరం చాలా పెద్ద ఆటు పోట్లతో కుదుపేసింది. నిజానికి 2023 చివరలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నుంచే బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బలు మొదలయ్యాయి.అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మూడోసారి అధికారం చేపడతామని భావించిన బీఆర్ఎస్ అధిష్టానానికి ఫలితాలు మాత్రం అనూహ్యంగా భారీ షాకిచ్చాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 65 సీట్లతో తెలంగాణలో మెజార్టీ మార్క్ దాటి అధికారంలోకి వచ్చింది. దీంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మరోవైపు, 39 స్థానాల్లోనే గెలిచిన బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీకే పరిమితమైంది. 2023 చివరలో అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలైన బీఆర్ఎస్ కష్టాలు 2024 ఏడాది మొత్తం కొనసాగాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీకి జైకొట్టారు. కొందరు నేరుగా కాంగ్రెస్ పార్టీలో చేరగా.. మరికొందరు మాత్రం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ బీఆర్ఎస్ పార్టీకి దూరమైనట్లు సంకేతాలిచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అటు హైకోర్టును ఆశ్రయించడంతోపాటు అసెంబ్లీ స్పీకర్‌పైనా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేసింది. కానీ, ఎలాంటి సానుకూల సంకేతాలు రాలేదు.ఇది ఇలావుంటే.. ఈ ఏడాది ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీని తీవ్ర నిరాశలోకి నెట్టేశాయి. సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకపోవడం శోచనీయం. ఇక, ఉపఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ హవా ఎక్కడా కనిపించలేదు. బీఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఇలాంటి ఫలితాలు చూడకపోవడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పార్టీ అధినేతతోపాటు పార్టీ శ్రేణులను కూడా తీవ్ర నిరాశకు గురిచేశాయి.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాస్త మెరుగైన ప్రదర్శన కనబర్చిన బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి పూర్తిగా చతికిలపడిపోయింది. ఈ ఫలితాల తర్వాత మరికొందరు బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కే కేశవరావు లాంటి సీనియర్ నేతలు కూడా కేసీఆర్ పార్టీని వీడారు.

# ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారు

గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై భారీ స్థాయిలో దృష్టి సారించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంగా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. టీడీపీ సభ్యత్వ నమోదుపై ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 76 లక్షల సభ్యత్వాలతో చరిత్ర సృష్టించామని అన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ఈ స్థాయిలో సభ్యత్వ నమోదు సాధ్యమైందని తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 76,89,103 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారని వెల్లడించారు.టీడీపీపై నమ్మకం, విశ్వాసంతో సభ్యత్వం తీసుకుంటున్నారని చంద్రబాబు వివరించారు. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని స్పష్టం చేశారు.కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ.1.35 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కేవలం రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా అందించే ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ అని వెల్లడించారు. 685 మంది పార్టీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారని, శాశ్వత సభ్యత్వం ద్వారా వచ్చిన నిధిని కార్యకర్తల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న నియోజకవర్గాల్లో నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి ముందుందని చంద్రబాబు వెల్లడించారు.మంగళగిరిలో 71, గంగాధర నెల్లూరులో 38, పెదకూరపాడులో 37 శాతం సభ్యత్వాల నమోదుతో ముందున్నాయని వివరించారు. డిసెంబరు 30వ తేదీ లోపు సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి త్వరలోనే గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.పార్టీకి ఎవరూ చెడ్డపేరు తీసుకురావొద్దని, ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అమెరికా వీసా కష్టాలకు చెక్.. తగ్గనున్న అపాయింట్‌మెంట్ వెయిట్ టైమ్

అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు అగ్రరాజ్యం మరో శుభవార్త చెప్పింది. వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం నెలల తరబడి నిరీక్షించే పరిస్థితిని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.ఇందుకోసం షెడ్యూలింగ్, రీషెడ్యూలింగ్‌లో కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. ఇకపై ఎలాంటి అదనపు ఫీజు లేకుండా ఒకసారి అపాయింట్‌మెంట్‌ను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించనుంది. జనవరి 1, 2025 అంటే నూతన సంవత్సరం నుంచి ఈ కొత్త రూల్స్‌ను అమలు చేయనున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడించింది.”ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌లు కల్పించాలి. వెయిటింగ్ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నిబంధనల్లో కొన్ని మార్పులు చేస్తున్నాం. జనవరి 1, 2025 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు మీకు నచ్చిన లొకేషన్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌కు తొలి షెడ్యూల్‌చేసుకోవచ్చు. ఒకవేళ ఏ కారణం చేతనైనా మీరు రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తే.. ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి షెడ్యూల్‌ను మార్చుకోవచ్చు. ఆ తర్వాత ఒకవేళ మీరు అపాయింట్‌మెంట్‌ను మిస్ అయినా.. లేదా రెండోసారి రీషెడ్యూల్ చేసుకోవాలనుకున్నా.. కొత్త అపాయింట్‌మెంట్ కింద బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దానికి మీరు మళ్లీ అప్లికేషన్ రుసుము చెల్లించాలి” అని ఎంబసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.హెచ్-1బి వీసా నిబంధనలు మరింత సరళతరం అపాయింట్‌మెంట్ ప్రక్రియను సులభతరం, వేగవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు దౌత్యకార్యాలయం తెలిపింది. దరఖాస్తుదారులు షెడ్యూల్ చేసుకున్న సమయంలో ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని సూచించింది. గత కొంతకాలంగా భారతీయులు అమెరికా వీసా అపాయింట్‌మెంట్ల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం బీ1/బీ2 విజిటర్ వీసా కోసం ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కావాలంటే ముంబయిలో 438 రోజులు ఎదురుచూడాలి. హైదరాబాద్‌లో అయితే ఈ సమయం 429రోజులుగా ఉంది. ఇక, స్టూడెంట్ వీసా అపాయింట్‌మెంట్‌కైతే హైదరాబాద్‌లో 115 రోజులు వేచి చూడాలి.ఇదిలా ఉండగా.. ఇప్పటికే హెచ్-1బి వీసా నిబంధనలను అమెరికా సరళతరం చేసింది. ఎఫ్-1 విద్యార్థి వీసాలను సులభంగా హెచ్-1బి వీసాలుగా మార్చుకొనే వెసులుబాటునూ కల్పించింది. దీంతో గతంలోనే హెచ్-1బి వీసా కోసం ఆమోదం పొందిన వారి దరఖాస్తులిక వేగంగా ప్రాసెస్ అవుతాయి.ఈ నిబంధనలు జనవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి.

( మొదటి పేజీ తరువాయి )

# ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ కోసం సిట్

మంత్రివర్గంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు.”చాలా రోజుల నుంచి ఓఆర్ఆర్‌పై చర్చ జరుగుతోంది. ఎన్నికల కంటే ముందు హడావుడిగా సరైన విధివిధానాలు అవలంబించకుండా టెండర్ ప్రాసెస్‌ను డీవియేట్ చేసి కొద్ది మంది వ్యక్తులకు ఆయాచిత లబ్ధి చేకూర్చడానికి ఔటర్ రింగ్‌రోడ్డును అప్పజెప్పారని సమాజమంతా, రాష్ట్రమంతా దీనిపై తీవ్ర చర్చ జరిగింది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ మీద విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయం. ప్రధాన ప్రతిపక్షం కోరిక మేరకు ఓఆర్ఆర్ టెండర్‌కు సంబంధించి ఈ సభ సభ్యులందరి ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నా” హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడానికి కారణం కాంగ్రెస్ : హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా రాణించడానికి కారణం కృష్ణా - గోదావరి నదీ జలాలు, ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్ మెట్రో రైలు, ఫార్మా, ఐటీ కంపెనీలు, శాంతి భద్రతలు కాపాడటం, మత సామరస్యం పెంపొందించడమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరం విశ్వనగరంగా ఎదుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు.వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ముఖచిత్రమే మారిపోయిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హస్తం పార్టీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగిందన్నారు. ఎన్నికల ముంగిట ఔటర్ రింగ్ రోడ్డును 30 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగిందని తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు లీజు టెండర్లపై విచారణ జరిపించేందుకు సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్)ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## గురుకుల పాఠశాలలో 33 మంది బాలికలకు అస్వస్థత

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 33 మంది అస్వస్థతకు గురయ్యారు. మైసూర్ బొండాలు తిని వాంతులు, కడుపు నొప్పితో బాధపడుతున్న బాలికలను ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స అనంతరం 15 మంది తిరిగి హాస్టల్‌కు చేరుకున్నారు. విద్యార్థినులు అజీర్తి సమస్యతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు.

## కేటీఆర్ పై ఏసీబి కేసు... ఈ-కార్ రేసింగ్ కేసులో ఏ1గా కేటీఆర్

గవర్నర్ అనుమతిని కూడా లేఖకు జత చేశారు.ఈ క్రమంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) ఏ, 13 (2) పీసీ యాక్ట్, 409, 102 బీ సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండా నిధులు చెల్లించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. కేటీఆర్ పై కేసు నమోదు కావడంతో,ఆయనను అరెస్ట్ చేస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. రెండు, మూడు రోజులలో కేటీఆర్ కు నోటీసులు జారీ చేసి, విచారణకు పిలిచే అవకాశంఉంది.

## ఏ హోదాతో హరీశ్ రావు మాట్లాడుతున్నారు?

ఆరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ప్రశ్నోత్తరాల కార్యక్రమం మొదలయింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... అసలు హరీశ్ రావు ఎవరని ప్రశ్నించారు. డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా? ఏ హోదాతో మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడున్నారని అడిగారు. నల్గొండ గురించి, తన గురించి మాట్లాడే హక్కు హరీశ్ కు లేదని చెప్పారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీని పట్టించుకోలేదని విమర్శించారు. నిన్న కూడా కోమటిరెడ్డి, హరీశ్ మధ్య మాటల యుద్ధం కొనసాగిన సంగతి తెలిసిందే.

## కాళేశ్వరంపై విచారణ.. తెలియదు, గుర్తు లేదన్న సోమేశ్ కుమార్, స్మితా సబర్వాల్..!

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. గురువారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు విచారణకు ఐఏఎస్ స్మితా సభర్వాల్, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ అనుమతులపై ప్రశ్నించారు. క్యాబినెట్ అనుమతి లేకుండానే జీవోలు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించింది. కమిషన్ ప్రశ్నలకు తెలియదని స్మితాసబర్వాల్ సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుల నిర్మాణంలో తన రోల్ లిమిటెడ్ అని, ప్రాజెక్టులపై తనకు అవగాహన లేదని ఆమె చెప్పినట్లు సమాచారం.ఇక, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కుడా ఇలాగే సమాధానం చెప్పడంతో జస్టిస్ పీసీ ఘోష్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. కొద్దికాలమే ఇరిగేషన్ సెక్రటరీగా ఉన్నానని.. సీఎస్ గా ఉన్నపుడు కెబినేట్ నిర్ణయాల మేరకు ముందుకెళ్లానని సోమేశ్ కమిషన్ కు తెలిపారు. కమిషన్ అడిగిన చాలా ప్రశ్నలకు.. తెలియదు, గుర్తుకు లేదు.. చాలా ఏళ్లైందని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పినట్లు సమాచారం. దీంతో అడిగే ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పాలని కమిషన్ సీరియస్ అయ్యింది. ఏ నిర్ణయమైనా కెబినేట్ నిర్ణయం మేరకు ముందుకెళ్లాననడంపై చంద్రఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిజెపోళ్లు అంబేడ్కర్ ను అవమానిస్తున్నారు

అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.లోక్ సభలో అంబేడ్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పార్లమెంట్ ఆవరణంలో కాంగ్రెస్ ఎంపిలు నిరసనకు దిగారు. కాంగ్రెస్ కు పోటీగా బిజెపి నేతలు ఆందోళన చేపట్టడంతో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో బిజెపి ఎంపి ప్రతాప్ సారంగీ గాయపడ్డారు. బిజెపి ఎంపి సారంగీ కిందపడటంపై రాహుల్ స్పందించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.పార్లమెంటులోకి వెళ్తుండగా బిజెపి ఎంపిలు అడ్డుకున్నారని, తనని, మల్లికార్జున ఖర్గేను బిజెపి ఎంపిలు వెనక్కి నెట్టేశారన్నారు. కాంగ్రెస్, బిజెపి ఎంపిల తోపులాటలో సారంగీ పడ్డారన్నారు. బిజెపి ఎంపి సారంగీ కిందపడ్డ దృశ్యాలు మీడియా కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయని రాహుల్ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారిందని, వారు అలా అన్ని సార్లు భగవంతుని నామం జపిస్తే స్వర్గంలో చోటు పొంది ఉండేవారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.